# <u>బ్యాంకుల మూలధన పునర్వ్యవస్థీకరణ (బ్యాంక్ రీక్యాపిటలైజేషన్) ప్రణాళిక ను ఆర్బీఐ స్వాగతిస్తుంది</u>

స్థిర ఆర్థిక వృద్ధికి, మూలధనం పటిష్టంగా ఉన్న బ్యాంకింగ్ రంగం మరియు తదనుగుణంగా ఆర్థిక మధ్యవర్తిత్వ విధానం అత్యవసరము. ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్న బ్యాంకులు గనుక రుణచరిత్ర బాగున్న సంస్థలు, గ్రహీతలకు రుణాలు ఇవ్వడంవల్ల యదార్థ పెట్టుబడుల వృద్ధి మరియు ఉద్యోగాల కల్పన అధికమవుతుందని ఆర్థిక చరిత్ర పునః పునః వెల్లడిస్తోంది. భారతీయ బ్యాంకింగ్ రంగ ఆరోగ్య పునరుద్ధరణకు భారత ప్రభుత్వం వారి ఈ నిర్దిష్ట ప్యాకేజి, దేశ ఆర్థిక భవిష్యత్తును పరిరక్షించడంలో చిరస్మరణీయమైన చర్యగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ విశ్వసిస్తుంది. గత దశాబ్ద కాలంలోనే తొలిసారిగా, బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళకు పూర్తి స్థాయిలో పరిష్కారం చూపే విధానంలో ఇది ఒక భాగం. అంతేగాకుండా, మిగతా రంగాలలో స్థూల ఆర్థిక పరిస్తితి పటిష్టతను ఈ చర్య సూచిస్తుంది. ఈ ప్రక్రియలో భారీ స్థాయిలో బ్యాంకులకు నిధులిస్తారు.

బ్యాంకింగ్ రంగానికి ప్రతిపాదించిన ఈ రీక్యాపిటలైజేషన్ ప్రణాళిక అనేక వాంఛనీయ విశేషతల మిళితం. మొదటిగా, ఈ రీక్యాపిటలైజేషన్ బాండ్ల నియోగించడం వల్ల అవి, బ్యాంకులకు ముందస్తు మూలధనం అందించడం తోపాటు ఆర్థిక ప్రభావాన్ని నిర్దిష్ట సమయం పాటు వాయిదా వేసేందుకు దోహదపడతాయి. అందువల్ల, ఈ బాండ్లు లిక్విడిటీ న్యూట్రల్ అంటే ప్రభుత్వ ఖజానా పై నగదు పరంగా ఎలాంటి భారం కలిగించవు, వడ్డీ వ్యయం కారణంగా విత్త లోటుపై స్వల్ప భారం మాత్రం పడుతుంది. రెండవది, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రైవేటు వాటాదార్ల పెట్టుబడులు పెరగడంతో, మూలధన అవసరాలకు కావలసిన నిధి(ఫండింగ్) మార్కెట్ ద్వారా లభించి నట్లౌతుంది. కట్టకడపటిగా గాకుండా, బ్యాలన్స్ షీట్లు బలంగా ఉన్న బ్యాంకులు ఈ బాండ్లను పొందడం ద్వారా సత్వర రుణ వితరణకు మరియు రుణ వృద్ధిని పెంచుకోవడానికి అర్హత, యోగ్యత పొందడమే గాకుండా, మిగతా బ్యాంకులకు మార్గదర్శక

మవుతూ, యోగ్యతా సామర్థ్యాదారిత పద్ధతి ఏర్పాటుకు దోహదంచేసినట్లౌతుంది. ఈ విధానం ముందటి రీక్యాపిటలైజేషన్ కార్యక్రమం( ప్రోగ్రాం )కన్నా భిన్నం; ఒక విధంగా, పబ్లిక్ రీక్యాపిటలైజేషన్ కార్యక్రమం (ప్రోగ్రాం) లోకి మార్కెట్ క్రమశిక్షణను (డిసిప్లిన్ ను) తీసుకొచ్చినట్లవుతుందని చెప్పవచ్చు.

ఆర్థిక సంస్కరణలు ఒకవైపు ఆర్థిక సుస్థిరతను కొనసాగించుతూనే, అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలి. ప్రభుత్వం ఇటువంటి సాహసోపేతమైన చర్యలు తీసుకుంటున్నందులకు; వాటిల్లో ముందుగా దివాలా స్మృతి (ఇన్సాల్వెన్సి అండ్ బ్యాన్క్రప్సి కోడ్)ని తీసుకురావడం అంటే కార్పొరేట్ సంస్థల స్ట్రెస్ తగ్గించేందుకు ఉపకరించడం, తరువాత ఇపుడు ప్రకటించిన బ్యాంకుల మూలధన పునర్వ్యవస్థీకరణ (బ్యాంక్ రీక్యాపిటలైజేషన్) ప్రణాలిక; రిజర్వ్ బ్యాంక్ తరపున, వారిని మేము శ్లాఘిస్తున్నాము. ఇటువండి చర్యలు పూర్తి స్థాయిలో ఆచరణీయం కావడానికి తద్వారా భారత ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధనకు ఆర్బీఐ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుంది.

(ఉర్జిత్ ఆర్. పటేల్)

గవర్నర్